సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 16, ఫిబ్రవరి 2025 పేజీలు - 8


# ఆదర్శనీయుడు ఒక్క వంతుల రామారావు

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : ఇటీవల మృతి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఒక్క వంతుల రామారావు ఆదర్శనీయుడని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి అన్నారు. శనివారం సీతారామ ఫంక్షన్ హాల్ లో జరిగిన రామారావు సంతాప సభలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని మాట్లాడారు. రామారావు ఉపాధ్యాయుడుగా ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారని, ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని కొనియాడారు. అనంతరం రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పిసిసి మెంబర్

మిగతా 2లో

# ప్రజలు అపోహలకు గురి కావొద్దు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో మృతి చెందిన కోళ్లను వేసిన సంఘటన పట్ల ప్రజలు ఎవరు అపోహలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రిజర్వాయర్‌లో మృతి చెందిన కోళ్లు వేసిన సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, వెటర్నరీ, జల మండలి తరఫున మల్టీ డిసిప్లినరీ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని, వీరితోపాటు, మూడవ పార్టీకి చెందిన లూసిడ్ కంపెనీకి నీటి శాంపిళ్లను పంపించడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న లింకు కెనాల్‌లో చనిపోయిన కోళ్లను పడేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, అయితే కోళ్ల మృత దేహాలు, మృత కణాలు అన్నీ కెనాల్ ఒడ్డుకు కొట్టుకువచ్చినట్లు ఆమె తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్,ఏ ఎస్పీ దేవరకొండ ఆర్డిఓ, జలమండలి, పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, వెటర్నరీ అధికారులతో కలిసి అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పీఏ పల్లి మండలం అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో చనిపోయిన కోళ్లు వేశారని సమాచారం వచ్చిన వెంటనే ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్, వెటర్నరీ, జలమండలి తరఫున సమగ్ర విచారణ జరిపించడం జరిగిందని, తమ విచారణలో 9 కిలోమీటర్ల దూరంలో నివసిస్తున్న ఒక పౌల్ట్రీ ఫార్మ్ యజమాని చనిపోయిన 45 కోళ్లను లింకు కెనాల్లో విసిరి వేశారని, ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఏఎస్పీ అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపి ఎఫ్ ఐ ఆర్ కూడా నమోదు చేశారని, రెవెన్యూ శాఖ తరఫున పబ్లిక్ న్యూసెన్స్ కింద, 133 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు తమకందిన సమాచారం మేరకు నీరు ఎలాంటి కలుషితం కాలేదని, నీటి ప్రవాహంలో ఎలాంటి మృత కళేబరాలు లేవని, అయినప్పటికీ భూపాల్‌లోని ల్యాబ్‌కు కూడా నీటి శాంపిల్లను పంపిస్తున్నామని, రానున్న 10,15 రోజులు ఈ విషయాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఇందుకోసం జలమండలి తరఫున ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేశామని, శుక్రవారం నుండి డ్రోన్లను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని, కెనాల్ రిజర్వాయర్, గేట్ ఏరియా, పంప్ ఏరియాలలో ఎలాంటి కోళ్ళ మృతదేహాలు కనిపించలేదని ఆమె తెలిపారు. కాబట్టి ప్రజలు ఎవరు అపోహలకు గురి కావద్దని పునరుద్ఘాటించారు. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి

మిగతా 2లో



# డబుల్ ఇంజన్‌తోనే తెలంగాణ అభివృద్ధి

## టిఆర్ఎస్, కాంగ్రెస్‌తో ఒరిగేది ఏమీ లేదు


## మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

1994వ సంవత్సరంలోనే ప్రధాని నరేంద్ర మోడీ కులాన్ని బీసీలు చేర్చడం జరిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సబబు కాదన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఈశాన్య రాష్ట్రాల కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ మూడు స్థానాలకు అభ్యర్థులను బరిలో నిలపడం జరిగిందని తెలిపారు. గతంలో టిఆర్ఎస్‌లో ఉన్న ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు ఏ ఒక్క సమస్యపై మాట్లాడలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యం ఎండగట్టే సభ్యుల సంఖ్య శాసనమండలిలో తగ్గిందని అన్నారు. అధికారంలోకొస్తే తేదీల వారీగా గ్రూప్ పరీక్షలు నిర్వహిస్తామని, జాబ్ క్యాలెండర్ తెస్తామని

మిగతా 2లో



# ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు అలహరి నరసింహా చార్యులు, ముడుంబై అన్వేష్‌కుమారచార్యులు ఆంజనేయ స్వామివారికి మాన్యసూక్త మంత్రంతో అభిషేకం, సింధూరంలో అలంకరించి నాగవల్లి దళాలతో సహస్రనామార్చన పూజలు నిర్వహించి స్వామివారికి అరటి పండ్లను,పులిహోర,దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్చకులు ఈవో టివి చలపతి, గురునాథం, కామిశెట్టి సీతారావమ్మ, సందీప్‌రెడ్డి, నాగరాజు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతర నిర్వహణకు అంతా సిద్ధం

## నేటి నుండి 20 వరకు పెద్దగట్టు జాతర

## భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు..

## సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : తెలంగాణలో రెండవ అతి పెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన దురాజ్‌పల్లి పెద్దగట్టు శ్రీలింగమంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16 నుండి 20 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. పెద్దగట్టుపై జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో కంటే భక్తులు అధికంగా జాతరకు వచ్చే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ఏర్పాట్లను చేశామన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టబందోబస్తు నిర్వహించేందుకు రెండు వేల మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. అలాగే ప్రత్యేకంగా వంద మందితో షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతర పరిసర ప్రాంతాలలో మొత్తం 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. దేవాదాయశాఖ ద్వారా శానిటేషన్ సిబ్బందిని నియమించడం జరిగిందని షిఫ్టుకు 30 మంది చొప్పున మూడు షిఫ్టుల్లో 90 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఐదు రోజులపాటు పనిచేస్తారని తెలిపారు. మరో 37 మంది అధికారులు పర్యవేక్షిస్తారు అన్నారు. జాతరలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా 110 మంది విద్యుత్ అధికారులు, సిబ్బందితో 9 లొకేషన్‌ను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ ప్రధాన పైప్ ద్వారా భక్తులకు త్రాగునీరు అందిస్తామని, ఇందులో భాగంగా గుట్ట కింద భాగంలో 20వేల లీటర్లు, గుట్టపై ప్రత్యేక ట్యాంక్ ఏర్పాటు చేసి నీటిని అందిస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం గుట్ట పరిసర ప్రాంతాలలో 25 చోట్ల నల్లాలను, 12 చోట్ల టబ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 8 చోట్ల ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 24 మంది డాక్టర్లతో పాటు 190 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని, మూడు అంబులెన్సులను అందుబాటులో ఉంచామన్నారు. భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో 60 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 200 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. గుట్ట వద్ద మూడు

మిగతా 2లో

సూర్య

16-02-2025 ఆదివారం

# ఘనంగా ధర్మ బిక్షం జయంతి వేడుకలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ భిక్షం 103వ జయంతి వేడుకలు సిపిఐ మర్రిగూడ మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిక్షం రెడ్డి, బుర్ర శేఖర్ యాదవ్, వెంకట్ రామ్, రఘుమయ్య, నిరంజన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

**మునుగోడు :** సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మబిక్షం ఆశయాలను



సాధిద్దాం అని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లి కంటి సత్యం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల నల్గొండ మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మ బిక్షం 103 జయంతి సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి రద్దు కోసం, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆర్థిక అసమానతలు లేని నూతన సమాజం కోసం కార్మిక, కర్షక, రాజ్యం కోసం జీవితాంతం త్యాగం చేసిన మహా నాయకుడు అని శాసనసభ్యునిగా, పార్లమెంటు సభ్యునిగా నల్లగొండ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల పక్షంగా నిలబడి కడవరకు కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి యోధుడని పేర్కొన్నారు. ఫ్లోరైడ్ పీడిత ప్రాంతంగా నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్బీసీ, శ్రీరామ్ సాగర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిన ప్రజా నాయకుడు అని వారి ఆశయాలని సాధిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు మాజీ సర్పంచ్ సురిగి చలపతి, సిపిఐ మండల కార్యదర్శి చాపల శీను, నకరికంటి యాదయ్య, పంతంగి స్వామి, జాజుల సత్యనారాయణ, సిపిఐ నాయకులు బి.లాలు, బండారు శంకర్, బెల్లం శివయ్య, రేవెల్లి అంజయ్య, తిరందాస్ శ్రీనివాస్, ఇరిగి యాదయ్య, కట్కూరి లింగస్వామి, అయితగోని యాదయ్య పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు, నిరంతర సృజనశీలి, కల్లు గీత కార్మికుల హక్కుల కోసం సాధనకోసం తన జీవితకాలం కృషి చేసిన మహనీయుడు, కీర్తిశేషులు బొమ్మగాని ధర్మభిక్షం హేమేందర్ గౌడ్ మాట్లాడుతూ అయన జయంతి సందర్భంగా ఆ మహానుభావుడిని స్మరించుకోవడం అంటే తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడదాక నిలబడిన ప్రజా నాయకుడిని,మట్టిమనిషిని గుర్తుచేసుకోవడమే. 3.సార్లు ఎమ్మెల్యేగా, 2 సార్లు ఎంపీగా, ఏ పదవిలో ఉన్నా, లేకున్నా పేదప్రజల హక్కులకోసం, వారి అభివృద్ధి కోసం పాటుపడిన మహా నాయకుడు.తాను చిన్నతనంలో చేపట్టిన ఎర్రజెండాను జీవితాంతం తన భుజాలపై మోసిన స్వార్థంలేని నాయకుడు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా నల్గొండ జిల్లా రాజకీయాల్లో ఆయనది చెరిపివేయలేని చరిత్ర,ప్రతి ఇంటికి పరిచయమే అవసరంలేని మహానేత.పీడిత తాడిత ప్రజల ఆత్మబంధువు ధర్మభిక్షం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎరుకల హేమేందర్ గౌడ్,కిసరి బాలరాజ్ గౌడ్,పేలిమెల్లి శ్రీధర్ గౌడ్, ముక్కర్ల మల్లేష్ యాదవ్, బందారపు బిక్షపతి గౌడ్, కౌకుంట్ల బాలిరెడ్డి, కోలా కృష్ణ గౌడ్, ఈదాలు, బుడేగే సత్తయ్య గౌడ్,పల్లెపాటి మహేష్,ముదిరాజ్,నాగ మల్లేష్,ముత్యాలు, బుగ్గ ఆంజనేయులు, గ్యదపాక బాల నరసయ్య,కొన్ని సంజీవ,శివరాత్రి గణేష్,శ్రీనివాస్ వడ్డెర,పల్లపు మహేష్, మల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

## - ఆటో వర్కర్స్ యూనియన్



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని గణపవరం రోడ్డు అండర్ పాస్ బ్రిడ్జి ఆవరణంలో శనివారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన మునగాల ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు, ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ జానీ మియా మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్య వెంటనే పరిష్కరించాలని మహిళ ప్రయాణికులు ఉచిత బస్సుకి అలవాటు కావడంతో ప్రయాణికులు ఆటో ఎక్కటం లేదని తద్వారా ఆదాయాన్ని కోల్పోయామని ప్రభుత్వం ప్రకటించిన సంవత్సరానికి 12 వేల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం నారాయణ, మేడిపల్లి సతీష్, కరుణాకరు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలు అపోహలకు గురి కావొద్దు

(మొదటిపేజీ తరువాయి)

మూడు స్థాయిల్లో తాగునీటినీ ఫిల్టర్ చేసిన తర్వాత మాత్రమే వదలడం జరుగుతుందని, అలాగే ఫిల్టర్ చేసిన నీరు 20 రోజుల నిలువ ఉంటుందని, నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో కోడి మృతదేహాలు వేసిన వట్టిపట్ల చర్య దుస్సాహస చర్య అని ఆమె పేర్కొన్నారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, జిల్లా యంత్రాంగం సీరియస్‌గా తీసుకుంటుందని, అలాంటి వ్యక్తులని వదిలే ప్రసక్తి లేదని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఎంతో మంది ప్రజలకు తాగునీరు అందించే నిర్మాణాలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రానున్న పది రోజుల్లో చుట్టుపక్కలగ్రామాలలో పౌల్ట్రీ ఫామ్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ లలో బతికున్న కోళ్లకు స్వాబ్ టెస్టుల తోపాటు వైరల్ కల్చర్ టెస్ట్ చేయిస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేకించి వెటర్నరీ టీం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. దేవరకొండ ఏఎస్పి మౌనిక, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ఇరిగేషన్ డి ఈ నాగయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మహేందర్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ జలమండలి అధికారులు తదితరులు ఉన్నారు.

# డబుల్ ఇంజన్‌తోనే తెలంగాణ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

చెప్పిన నాయకులు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితులలో లేదన్నారు. ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుతోపాటు, ఎడ్యుకేషనల్ బడ్జెట్ డబుల్ చేస్తామన్నారు. అలాగే యూనివర్సిటీలను అప్గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు. 1600 కోట్లతో భువనగిరిలో ఎయిమ్స్ ను ఏర్పాటు చేశామన్నారు. సమ్మక్క సారక్క ట్రైబల్ గిరిజన ఇన్స్టిట్యూట్ మోడీ ప్రారంభిస్తారని తెలిపారు. ఎస్సీల సాధికారత కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. బీసీ సంఘాల డిమాండ్ కు తాము అండగా ఉంటామన్నారు. 1994 సంవత్సరం 25 జూలై ప్రధాని మోడీ కులాన్ని బీసీలుగా గుర్తించడం జరిగిందని, వాస్తవాలు తెలుసుకోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం సబబు కాదన్నారు. ప్రధాని మోడీ కులం బీసీ నే అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ సీఎం మెహతా ఉన్న సమయంలోనే మోడీ కులాన్ని బీసీ లో చేర్చారన్న విషయం తెలుసుకోవాలని అన్నారు. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి మాట్లాడే మాటలు కావని, సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారన్నారు. యాదవ్ గౌడ్ కూడా కన్వర్టర్ బీసీ లేనని రేవంత్ అంటాడా అని ప్రశ్నించారు. మండల్ కమీషన్ తొక్కి పెట్టిందే కాంగ్రెస్ అని, బిజెపి అధికారంలోకి వచ్చాక అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు, కంకణాల శ్రీధర్ రెడ్డి, కంకణాల నివేదిత రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, నూకల వెంకటనారాయణ రెడ్డి, దోనూరి వీరారెడ్డి, పాలకూరి రవి గౌడ్, దుబ్బాక సాయి, పోకల దశరథ, మంగళ పెల్లి కిషన్, రావెల్ల కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతర నిర్వహణకు అంతా సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఐదు రోజులపాటు ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. గుట్ట పరిసర ప్రాంతాల్లో ఫుడ్ కమిటిలు పర్యవేక్షిస్తాయని కలుషిత ఆహార పదార్థాల నియంత్రించేందుకు కృషి చేస్తామన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండకుండా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బందికి కేటాయించిన షిఫ్ట్ల ప్రకారం విధులకు హాజరుకావాలని 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. జాతరలో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని సూచించారు. జాతరలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే సూర్యాపేట ఆర్డీఓ, జాతర నోడల్ అధికారి వేణుమాధవ్‌కు సమాచారం అందించాలని తెలిపారు. సమావేశ అనంతరం అధికారులతో కలిసి జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్దగట్టు చైర్మన్ పోలబోయిన నర్సయ్య యాదవ్, సిపిఓ ఎల్ కిషన్, జిల్లా వైద్యాధికారి కోటాచలం, సూర్యాపేట డిఎస్పీ రవి, సూర్యాపేట మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, తహశీల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, దేవాలయ ఈఓ కుశలవయ్య, ఇంట్రా ఈఈ శ్రీనివాసరావు, గ్రిడ్ ఈఈ కర్ణాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి పాలరాజ్, ఏడిఈ రాములు నాయక్, అగ్నిమాపక అధికారి యజ్ఞ నారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు ఒక్క వంతుల రామారావు

(మొదటిపేజీ తరువాయి)

చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తావరపు పాండురంగారావు, మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, బారసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కె.మూర్తి, అన్ని పార్టీల నాయకులు, న్యాయవాదులు, ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులకు ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం తెలంగాణ రాష్ట్రంలో మాదిగ మాదిగ ఉపకులాల చిరకాల కోరిక ఏబిసిడి వర్గీకరణ కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డికి, సబ్ కమిటీ సభ్యులకు దక్కుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి కూరేళ్ల రమేష్ మాదిగ జిల్లా అధ్యక్షులు బుషి మహేష్ మాదిగలు అన్నారు. అందుకుగాను శనివారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ వీరి పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్ మాదిగ అధ్యక్షతన యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పాలభిషేకం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపినారు. అందులో భాగంగానే వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కొరకు గతంలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వగానే మొట్టమొదటిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేస్తానని చెప్పి మాట తప్పకుండా అమలు చేస్తున్నందుకు వారికి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాల ఫలితంగా, మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని అన్నారు. అలాగే వర్గీకరణ జరగగానే తట్టుకోలేని మాల సోదరులు అక్కడక్కడ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. అలా కాదు మీరు ఇప్పటికైనా మనసు మార్చుకొని మాకు ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మాదిగలుగా కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ కృతజ్ఞతగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజు, మాదిగ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బొట్ల శ్రీనివాస్, మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వంగపల్లి ఉప్పలయ్య, మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు కాలకుంట్ల రమేష్, మాదిగ జిల్లా నాయకులు మీసాల ఉప్పలయ్య, మాదిగ యువసేన నాయకులు కొల్లూరు మధు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల దాడిలో 17 గొర్రెలు మృత్యువాత



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన తెల్జిరి నరసింహ గొర్రెల మందపై శుక్రవారం రాత్రి వీధి కుక్కలు దాడి చేసి 17 గొర్రెలను చంపేశాయి.ఎంతో కష్టపడి పెంచుకుంటున్న గొర్రెలు కుక్కలదాడిలో మృతి చెందడంతో నరసింహ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెలిసిన వెంటనే గొర్రెల మేకల పెంకందారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ సంఘటన స్థలానికి చెరుకొని బాధితుని పరమార్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల దాడిలో 17 గొర్రెలు మృతి చెందగా వాటి విలువ దాదాపు 1.70లక్షల రూపాలయ వరకు ఉంటుందని బాధితున్ని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా చనిపోయిన జీవాలను గ్రామపంచాయతీ,పశుసంవర్ధక అధికారులు రికార్డులో నమోదు చేయాలని,గాయపడిని జీవాలకు వైద్య సేవాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడి మృతి



రాజపేట, మేజర్‌న్యూస్ : తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన శనివారం రాజాపేట మండలం నెమిల గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ అనిల్ కుమార్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన పాల సిద్ధులు (38) రోజు మాదిరిగానే కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కాడు. కల్లు దింపుతున్న క్రమంలో మోకు జారీ చెట్టుపై నుండి పడ్డాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ అనిల్ కుమార్ తెలిపారు. మృతుడికి భార్య స్వాతి, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన పాశం గోపాల్ రెడ్డి

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ గ్రామ వాస్తవ్యులు, పగిళ్ల శేఖర్ సైదుల్ ముత్యం నాన్న పగిళ్ల అంజయ్య మరణించటం జరిగింది. వారి నివాసంలో వారి పార్ధీవ దేహాన్ని సందర్శించి, పులా మాలలు వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి వీరితో పాటు. మాజీ ఉపసర్పంచ్ పగిళ్ల లాలయ్య, మండల బీఆర్ఎస్ నాయకులు వేముల యాదయ్య, షేక్ కాసిం, పోలే పల్లి రాజారాములు, నరసింహ, యాదయ్య, ముష్టిపల్లి లింగస్వామి పాల్గొన్నారు.



### భారత్ వికాస్ పరిషత్ విద్యా వికాస్

# ఉపకార వేతనాల చెక్కులు అందజేత

## కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపురం మండల విద్యాధికారి శ్రీనివాస్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పేద విద్యార్థుల చదువుల కోసం విద్యా వికాస్ ఉపకార వేతనాలను అందజేస్తున్నట్లు భారత్ వికాస్ పరిషత్ దక్షిణ భారత సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేంద్ర కృష్ణ అన్నారు. శనివారం భారత్ వికాస్ పరిషత్ కొమరంభీమ్ శాఖ చౌటుప్పల్ ఆధ్వర్యంలో నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉపకార వేతనాలకు మంజూరైన విద్యార్థులకు సి.చందన, జీ. సోనీ, ఎం.అక్షయ, ఎస్.మహాలక్ష్మిలకు నారాయణపురం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, బీవీపీ దక్షిణ సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేంద్ర కృష్ణ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్బంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు తోడుగా నిలబడు తున్న బీవీపీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరంభీమ్ శాఖ అధ్యక్షులు చీకురి వెంకటేశం గౌడ్, సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు, సేవా కన్వీనర్ బోయిన వెంకటేష్, సభ్యులు అంతటి నరేష్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ నియామకం పట్ల హర్షనీయం

## పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : జాతీయ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ప్రకటించిన 9 రాష్ట్రాల ఇన్చార్జిలను జాతీయ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ నియమించారు. ఈ నియామకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిగా మధ్యప్రదేశ్‌కి చెందిన మీనాక్షి నటరాజన్ నియామకం పట్ల తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు ప్రతిఫలం ఉంటుందన్నారు. గతంలో ఎన్.ఎస్. యు.ఐ జాతీయ అధ్యక్షురాలుగా పనిచేసిన మీనాక్షి నటరాజన్ నేడు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకుంటున్నారని అన్నారు.

# జ్ఞానాన్వేషణకై మనస్సును కేంద్రీకరించాలి

## బడుగు శ్రీరాములు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల పురపాలక కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్, బడుగు రామ స్వామి కమలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నే శివకుమార్ అధ్యక్షత వహిం చారు. ఈ కార్యక్రమనికి ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానాన్వేషణ కొరకు మనసును పాఠ్యాంశములపై శ్రద్ధ వహిం




చాలన్నారు. విజ్ఞత, వివేకం సమకాలీన విజ్ఞానం పెరగడానికి ఈ క్విజ్ పోటీలు దోహదం చేయనని అన్నారు. ఈ కార్యక్రమంలో 13 బృందాలు పాల్గొన్నారు. విజేతలకు పుస్తక గుచ్ఛాలతో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి




మోత్కూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల హామీలో భాగంగా అన్ని మున్సిపల్, పట్టణాల్లో ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి, అమలు చేసి పేదలకు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మోత్కూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని సుందరయ్య కాలనీలో ఇంటింటికి తిరిగి వారి సమస్యలను తెలుసుకొని వారికి వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా బొల్లు యాదగిరి మాట్లాడుతూ చిన్న చిన్న పట్టణాలను మున్సిపల్ పట్టణాలుగా ప్రకటించడం వల్ల అనేకమంది వ్యవసా య కూలీలకు, పేదలకు సరైన పనులు లేక అనేక ఇబ్బందులు పడుతూ అర్థాకలితో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను నిలిపి వేసి పేదలని ఇబ్బంది పెడుతున్నదని తాము అధికారంలోకి వస్తే అన్ని మున్సిపల్, పట్టణాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వము అధికారం చేపట్టి సంవత్సరము గడిచినా ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. వ్యవసాయ పనుల సందర్భంగా పట్టణానికి సంబందించిన పేదలు మండలంలోని వివిధ గ్రామాలకు పోయి వ్యవసాయ పనులు చేసి తమ కుటుంబాలను పోషించుకుంటు న్నారని, గ్రామాల్లో వ్యవసాయ పనులు అయిపోయిన తర్వాత పట్టణాల్లో పనులు లేక కుటుంబాలను పోషించుకోలేక, ఇంటి అద్దెలు చెల్లించలేక, విద్య వైద్యం విషయంలో కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. అనిశ్చి తమైన ఉపాధి అవకాశాలు, ఆదాయ మార్గాలను దాటుకొని పట్టణ పేద ప్రజలు నాణ్యమైన జీవన ప్రమాణాలను అందుకోవాలంటే పట్టణాలలో కచ్చితంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ బడ్జెట్లో రూ. 2.5 లక్షల కోట్లు ఉపాధి హామీకి కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, కనీస కూలీ రోజుకు 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో వీటి సాధన కోసం పేదలను సమీకరించి పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాముల మ్మ, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు కందుకూరు నర్సింహ, సభ్యులు గుండు లక్ష్మి, సావిత్రి, ఎస్.శోభ, ఎండి. తహరా, నాగమ్మ, వెంకటనారాయణమ్మ పాల్గొన్నారు.

# కీర్తన కుటుంబానికి అండగా ఉంటాం

హుజూర్‌నగ ర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన మాతంగి కీర్తన ఇటీవల మృతిచెందడం జరిగింది. శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ కీర్తన కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తన చిన్న వయస్సులో చనిపోవడం బాధాకరమన్నారు. కీర్తన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య


# స్వర్ణగిరిలో ఘనంగా శ్రీ సుదర్శన నరసింహ హవనం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంత రహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఉట్కూరి అశోక్ గౌడ్‌కు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర మంత్రి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంలో ఉట్కూర్ అశోక్ గౌడ్ శనివారం రోజు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారు యాదాద్రి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైనందుకు నేను మీకు శుభాకాంక్షలు తెలియజేయాలని వారిని కలిసిన సందర్భంలో వారే యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్‌ని సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# మహా కుంభాభిషేకానికి ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఈవో



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఈ నెల 19 నుండి 23 వరకు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి 'స్వర్ణ దివ్యవిమాన గోపుర మహా కుంభాభిషేక' ప్రతిష్ఠా మహోత్సవాలు ఈ నెల 19 నుండి 23 వరకు 'పంచకుండాత్మక సుదర్శన నృసింహ మహాయాగం' 23న స్వర్ణ విమాన గోపురానికి 'మహాకుంభ సంప్రోక్షణ'. 23న ఉదయం 11:54 గంటలకు స్వర్ణవిమాన గోపురానికి కుంభాభిషేకం. వానమామలై రామానుజా జీయర్ స్వామి చేతుల మీదుగా ఉత్సవాలు శ్రీలక్ష్మీ నరసింహస్వామి. జన్మ నక్షత్రం స్వాతి రోజైన ఈ నెల 19న బుదవారం స్వర్ణ విమానం ఆవిష్కరణకు తలపెట్టిన మహాకుంభాబి షేకానికి ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఈవో తెలిపారు. నాలుగు రోజులు పంచకుండాత్మక యాగం కొనసాగనుంది. యాగం నిర్వహణకు ఐదు కుండాలతో ప్రధానాలయ ఉత్తర మాడవీధిలో తాత్కాలిక పర్ణశాల ఏర్పాటవుతోంది. 108 మంది రుత్వికులతో నృసింహ మూల, మూర్తి మంత్రం.. రమాయణ, మహాభారతం ఇతిహాసాల పఠనం చేపడతారు. యాగం పర్యవేక్షించే వానమామలై మఠం పీఠాధిపతి, బృందానికి ప్రత్యేక బస ఏర్పాట్లు చేస్తున్నారు. నదుల నుంచి జలాల సేకరణ జరుగుతోంది. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయ స్థాయికి తగ్గట్లు విమాణం ఆవిష్కరణ మహాక్రతువు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నాం లక్ష మంది భక్తులు పాల్గొంటారన్న అంచనాతో సన్నాహాలు చేపట్టామని ఈవో భాస్కర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు నల్లన్ దీగల్ నరసింహ చార్యులు, కాండూరి వెంకటాచార్యులు, అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, డిఇఓ భాస్కర్ శర్మ, రాజన్ బాబు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతరులు, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక

**- ఎమ్మెల్సీ కోటిరెడ్డి**




హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల పరిధిలోని, మారేపల్లి గ్రామంలో అతి పురాతమైన ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగ దేవాలయ కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఎడ్ల పందాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. శ్రీ శ్రీ లక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం దేవాలయ నిర్వాహకులు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు నిర్వహించిన జిల్లా స్థాయి ఎడ్ల పందెంలను ప్రారంభించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ జాతరులు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది అంజద్ ఖాన్, గ్రామస్తులు అనుముల యాదయ్య, మారెపల్లి క్రాంతి, మెండే ఏడుకొండలు, రుద్రాక్షి భిక్షపతి, గండేయాదయ్య, దేవాలయ ఛైర్మన్ గడిదే శ్రీను, భీమా నాయక్, గండె వెంకటయ్య, నక్క దుర్గశంకర్, అయితరాజు నాగరాజు, గణపతి వెంకన్న, రామగిరి మల్లేష్, వింజమూరి సురేష్, గండికోటగిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎ.కెఫౌండేషన్ చైర్మన్







హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలోని లక్ష్మీనరసింహ్మ స్వామి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఎల్ఐసి ఏజెంట్ పొదిల సైదులు-భాగ్యలక్ష్మి కుమారుడు చి"నవీన్-మౌనిక వివాహ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి వధూవరు లను ఆశీర్వదించిన ఎ.కె. ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ అడ్వకేట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సూర్య పేపర్ బ్యూరో మాధురి యాదగిరి. మాల మహానాడు జిల్లా నాయకులు నామ లింగయ్య, సాయి బృందావన్ కాలనీ అధ్యక్షులు అలుగుల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల బిక్షపతి, పిల్లి సైదులు యాదవ్, నాగయ్య, నాగరాజు, శ్రవణ్ యాదవ్ పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

**– కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి**





చింతపల్లి, మేజర్‌న్యూస్ : దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్, చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో సాయినాథుని కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శనం చేసుకొన్నారు. దైవ దర్శనం మనసుకు ఉల్లాసాన్ని, సంతోషాన్ని కలిగించింది. కొత్త ఉత్సాహం,ఉత్తేజం నిలువెల్లా నింపింది. దైవ సన్నిధి మా అందరికీ మధురానుభూతి కలిగించిందన్నారు. అల్లుడు కూతురు, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని గుర్రాలదండి గ్రామ పరిధిలో శనివారం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు గిరిజన ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,గిరిజన నాయకులు పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గోళి పింగల్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి,సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయాల కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, సేవాలాల్ కమిటి సభ్యులు చంద్రభాను నాయక్, గోపి నాయక్,రాజేందర్ నాయక్, సతీష్ నాయక్, వినోద్ నాయక్, లింగ నాయక్, సామల ప్రవీన్ రెడ్డి,పల్లా భాస్కర్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, సోమ శివకుమార్, బుయ్య సంతోష్ గౌడ్, విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని





పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగ వీటి రామారావు, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణలు పిలుపునిచ్చారు. శనివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ బానోత్ బాబు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గిరిజన జాతి అభివృద్ధి కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని, ఆయన జీవిత చరిత్రను భావి తరాలకు తెలియచెప్పాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకువెళ్లి సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల విద్యార్థులు బంజారా పాటలకు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆట, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, డాక్టర్ దశరథ నాయక్, తాసిల్దార్ లు హిమబిందు, సరిత, వాజీద్, ఎండిఓ రామచంద్రరావు, కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు భూక్య రవి నాయక్, మాలోత్ సైదా నాయక్, బర్మావత్ రాజు నాయక్, నందాలల్ నాయక్, హాజీ నాయక్, హనుమాన్ నాయక్, రాము నాయక్,భవ సింగ్, రఘు పాల్గొన్నారు.

**సూర్యాపేట టౌన్ :** గిరిజన జాతిని చైతన్యం చేయడంలో సంత్సేవాలాల్ మహారాజ్ విశేష కృషి చేశారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గిరిజన న్యాయవాదుల సంఘం నాయకులు వీరేష్ నాయక్, గుగులోతు రాజారాం నాయక్లు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపంలో గిరిజన న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సంఘ సంస్కర్తగా గిరిజనులను చైతన్యపరచడంలో సేవాలాల్ మహారాజ్ కృషి చేశారన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించి గిరిజన జాతి అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నూకల సుదర్శన్




రెడ్డి, తాళ్ళపల్లి సత్యనారాయణ, కుంట్ల ధర్మార్జున్, డప్పు మల్లయ్య, తొగిటి మురళీ, బానోతు ప్రదీప్, సతీష్, రవి కిరణ్, నాగేశ్వర్రావు తదితరులు ఉన్నారు.

**భూదాన్పోచంపల్లి :** స్వాతంత్ర సమరయోధుడు, మాజీ పార్లమెంటు సభ్యులు



బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 103వ జయంతిని శనివారము భూదాన్పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గునిగంటి మల్లేశం గౌడ్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తండా వెంకటేశం, మక్తాల పోచయ్య, కందే యాదయ్య, చెరుకు అంజయ్య, బండి యాదగిరి, కొయ్యడ నరసింహ, సార బాలయ్య, చెరుకు మల్లేశం, తంతరపల్లి శ్రీనివాస్, కట్కూరి పాండు, వేముల సుమన్, తండ కిషన్, కొండ యాదయ్య, తండ నరసింహ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** మండల పరిధిలోని లుంబతండాలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 286వ



జయంతి సందర్భంగా భోగ్ బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గిరిజనులందరికి సకాలంలో మంచి పంటలు పండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని గిరిజన నాయకులు సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు గుగులోతు కృష్ణనాయక్, బాబునాయక్, రాంబాబునాయక్, ఫుల్సింగ్నాయక్, శ్రీనునాయక్, కుర్మానాయక్, రవినాయక్, నాగు నాయక్ పాల్గొన్నారు.

**సూర్యాపేట :** స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు,




మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మబిక్షం జీవితం నేటితరానికి ఆదర్శప్రాయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం సిపిఐ కార్యాలయం ధర్మబిక్షం భవన్లో ఆయన 103వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నవాబు రాక్షసపాలన, రజాకార్లు, భూస్వాములు, జమీందార్లు ఆగడాలను అంతమొందించే ఆలోచనలతో లక్షలాది పేద ప్రజల హక్కులను స్వేచ్ఛను కాపాడాలని వారిని ఎదిరించడానికి గుండె ధైర్యంతో నిరంకుశపాలన అంతం చేయడానికి ఉద్యమాలు నడిపిన గొప్పవ్యక్తి బొమ్మగాని ధర్మబిక్షం అని కొనియాడారు. పీడిత ప్రజల హక్కుల కోసం ప్రజల్ని చైతన్యం చేసిన కమ్యూనిస్టు నేత అన్నారు. దున్నేవాడికి భూమి కావాలని, గీసేవాడికి చెట్టు కావాలని, గీత కార్మికుల రక్షణకు ఎక్స్గ్రేషియా హక్కుల కోసం సుదీర్ఘకాలం పోరాడి జీవితాంతం ప్రజల బాగుకోసం పనిచేసిన నాయకుడు బొమ్మగాని ధర్మబిక్షం అని కొనియాడారు. స్వతంత్రం అనంతరం భారతదేశంలో జాతీయస్థాయిలో గీతకార్మికుల హక్కుల రక్షణకు చట్టాలను తేవడంతో నేటికి ఆయా వర్గాల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. గీతవృత్తి కార్మికులకు కులసంఘాల కాకుండా వృత్తి సంఘాలను ఏర్పాటు చేసి కార్మికుల తలరాతలు మార్చడమే కాకుండా దొరలకు ఊడిగం చేసే బతుకుల నుండి విముక్తి చేయించారన్నారు. గీత కార్మిక కుటుంబాలలో వెలుగులు నింపారని వన పెంపకానికి 5 ఎకరాల జిఓను సాధించి గ్రామ గ్రామాన తాటి, ఈత వనం పెంచడం ద్వారా ఉపాధి గ్యారెంటికి పునాదులు వేశారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు, మూసీ, డిండి ప్రాజెక్టుల నిర్మాణం కోసం, ప్రాజెక్టులపై పనిచేస్తున్న కూలీల హక్కుల సంక్షేమం కోసం సంఘాలు పెట్టి పోరాటాలు నిర్వహించిన కార్మిక నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, దోరపల్లి శంకర్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హస్సేన్, ఖమ్మంపాటి అంతయ్య, రేగటి లింగయ్య, తొగటి మురళీ, నిమ్మల ప్రభాకర్, గోపగాని రవి, దీకొండ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎండి పాషా, దీకొండ రవి, మల్లికార్జున్ రెడ్డి, దేశగాని హేమలత, వాడపల్లి గోపి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడ్యా శ్రీనునాయక్ ఆధ్వర్యంలో



బంజారా ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహా రాజ్ 286వ జయంతి ఉత్సవాలను శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో ఎస్ఐ అజ్మీరా రవీందర్నాయక్ పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాలోతు శంకర్ నాయక్, భాషనాయక్, బాలునాయక్, నాగార్జుననాయక్, అభినాయక్,శ్రీరామ్నాయక్, బాలకృష్ణ నాయక్, వినయ్నాయక్, హరినాయక్ పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా గిరిజనులు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను వివిధ గ్రామాలలో నిర్వహించారు .ప్రశాంతపురి తండా గ్రామపంచాయతీ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రశాంతపురి తండా గ్రామంలో సంత్ సేవాలాల్ మహా రాజ్ గుడి నిర్మాణం చేపట్టాలని గ్రామ పెద్దలు, గ్రామ ఉద్యోగస్తులు, గ్రామ ప్రజలు అందరూ కలిసి స్థలాన్ని పరిశీలించి, గుడి నిర్మాణాన్ని చేపట్టాలని పెద్ద మనుషుల సమక్షంలో అందరూ మాట్లాడి గ్రామ ప్రజలందరి సహకారంతో గుడి నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించినారు. ఈ కార్యక్రమంలో కేతావత్. కిషన్ నాయక్, మండల విద్యాధికారి దశరథ నాయక్, దేవా నాయక్, రైల్వే ఉద్యోగి గోవర్ధన్ నాయక్, జగన్ నాయక్, శ్రీను నాయక్, ఇస్లావత్ పరమేష్ నాయక్, హచ్య నాయక్, సేవ్యా నాయక్, లచ్చిరాం నాయక్, ఇస్లావత్ నరసింహ నాయక్, బాణావత్ మల్లేష్ నాయక్, బాణావత్, ప్రవీణ్, లాలూ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల పోరాట ఫలితం

## – పులిగిల్ల బాలయ్య

భువనగిరి, మేజర్న్యూస్ : యాదాద్రి జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ కమిటీ జాయింట్ యాక్షన్ కమిటీ భువనగిరి మండల చైర్మన్గా బిచ్చల మైసయ్య ను నియమించినందున కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తంగళ్ళపల్లి రవికుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మైసయ్య గారిని స్వీట్లు పంచి శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఎస్సీలు విద్యా ఉద్యోగ ఆర్థిక పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి కొరకు ఎస్సీ వర్గీకరణ ఏబిసి చేసి అసెంబ్లీలో బిల్లు పెట్టడం జరిగింది. దేశంలోని గర్వించదగ్గ విషయమని అందుకు ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందుకోవడానికి గ్రామస్థాయిలో కమిటీలను పటిష్టం చేసి భువనగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో దళిత యువకులను చైతన్యపరిచి ప్రభుత్వం చేపట్టే పథకాలపై అవగాహన కల్పిస్తూ కమిటీలను నిర్వహించాలని మాట్లాడారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య మాట్లాడుతూ ఎస్సీల 30 ఏళ్ల పోరాట ఫలితంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ఏర్పాటు కావడం. చాలా గర్వించదగ్గ విషయం విషమని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పథకాలు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు ఏనుగు ధర్మారెడ్డి, ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నాయకులు గోనూరి వేణుగోపాల్ కుమార్, గోమార్ మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగినేని హరినాథ్, సీనియర్ నాయకులు వివిధ గ్రామా నాయకులు పాల్గొన్నారు.



సూర్య



# సహకార సంఘాల పదవీకాలం పొడిగింపు పట్ల హర్షం



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవో 74 ను జారీ చేసిన సందర్భంగా కోదాడ నియోజకవర్గంలో ఉన్న పిఎస్‌సిఎస్ చైర్మన్లు అందరూ హర్షం వ్యక్తం చేశారు. శనివారం కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చైర్మన్ అంతా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆరు నెలలు పొడిగించడం అభినందనీయమన్నారు. నల్గొండ డిసిసిబి సహకారాలతో సహకార సంఘాలను అభివృద్ధి పదంలో నడిపిస్తామని కోదాడ నియోజకవర్గం పిఎసిఎస్ చైర్మన్లు తెలిపారు. సంఘం సభ్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కొండ సైదయ్య, కాపుగల్లు చైర్మన్ నంబూరి సూర్యం, ఎర్రవరం చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, అనంతగిరి చైర్మన్ డేగ బాబు, కోదాడ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, చిమిర్యాల చైర్మన్ కొత్త రఘుపతి, చిలుకూరు చైర్మన్ జనార్ధన్, నడిగూడెం చైర్మన్ కొల్లు రామారావు, బేతవోలు చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం

## – అశోక్ గౌడ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో కలవడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో పార్టీని అభివృద్ధి చేయాలని స్థానిక సంస్థ ఎన్నికల్లో అధిక స్థానాలు కైవసం చేసుకోవాలని గతంలో కూడా భువకనగిరిలో మనం అనేక విజయాలు సాధించామని ఆయన అన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్‌కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు అశోక్ పార్టీని ముందుకు తీసుకెళ్తావని ఆశిస్తూ ఈ బాధ్యత నీకు ఉపయోగించడం జరిగింది కావున మీ సహాయశక్తి రా కృషిచేసి పార్టీని అత్యంత ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్లాలని కిషన్ రెడ్డి అశోక్‌తో అన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడు మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ పెద్దలు నన్ను జిల్లా అధ్యక్షుని చేసినందుకు కేంద్ర మంత్రులు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, బిజెపి మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్‌కి ప్రత్యేకంగా రుణపడి ఉంటానని పార్టీ అభివృద్ధి కోసం నా చాయ శక్తుల కృషి చేస్తారని ఆయన అన్నారు. వారితోపాటు చంద్రశేఖర్ రెడ్డి, మేక రాంరెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో పార్టీని అభివృద్ధి చేయాలని స్థానిక సంస్థ ఎన్నికల్లో అధిక స్థానాలు కైవసం చేసుకోవాలని,గతంలో కూడా బోనగిరిలో మనం అనేక విజయాలు సాధించామని అన్నారు. మీ సహాయశక్తి రా కృషిచేసి పార్టీని అత్యంత ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్లాలని కిషన్ రెడ్డి అశోక్‌తో అన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడు మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ పెద్దలు నన్ను జిల్లా అధ్యక్షుని చేసినందుకు కేంద్ర మంత్రులు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, బిజెపి మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్‌కి ప్రత్యేకంగా రుణపడి ఉంటానని పార్టీ అభివృద్ధి కోసం నా చాయ శక్తుల కృషి చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చంద్రశేఖర్ రెడ్డి, మేక రాంరెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

## – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొచ్చి 15 నెలలు గడుస్తున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్ ఆరోపించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కొత్త బస్టాండ్ ఎదురుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటోలలో ప్రయాణికులు ఎవ్వరు ఎక్కడం లేదని దీనివల్ల ఆటో డ్రైవర్లు తమ పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటికిరాయిలు, ఆటో ఇన్సూరెన్స్, ఇన్స్టాల్మెంట్ కట్టలేక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారి దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 మరియు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న నేటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని, దీనికి తోడు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉప్పల్ డిపో నుంచి భువనగిరికి అదనపు బస్సులు వేసి ఆటో డ్రైవర్ల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన మాట తప్పితే పోరాటం తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్ ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు కొత్త కృష్ణ, భూపాల్ రెడ్డి, సాధనమైన వెంకటేష్, గుర్రాల పాండు, బోడ చంద్రయ్య, బండి రమేష్, బోయిని బిక్షపతి,రచ్చ మోహన్ దాస్, రాములు, వెంకటేష్, రాజు, శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కంచల మైసమ్మ దేవి ఆలయానికి విరాళం అందజేసిన వామన్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని మీదితండా నేమునగోముల గ్రామ పరిధిలో గల శ్రీ కంచల మైసమ్మ దేవి దేవాలయ అభివృద్ధికి వన వంతు సహాయంగా అవుషాపూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు కవాడి వామన్ రెడ్డి 50వేల రూపాయల విరాళం శనివారం కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ అండ్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి,సంకూరి బాలయ్య,సుంకరి యాదిరెడ్డి, ఆముదాల చంద్రయ్య,ఆముదాల పాండు గౌడ్,కొరిమిల్ల కృష్ణారెడ్డి, రవికుమార్, వంగూరి జంగయ్య,కొలిచెలిమ బాలరాజు,శివకుమార్,మెట్టు శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ కమిటి సభ్యులు ధీరావత్ వెంకటేష్ నాయక్,రామావత్ కిషన్ నాయక్, చందర్ నాయక్,సురేష్ నాయక్,పరమేష్ నాయక్,జగన్ నాయక్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీ పేరిట రాజపేట తహసీల్దార్‌కి టోకరా

## – తహసీల్దార్ డబ్బు పంపించిన తీరు పై చర్చ



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలంలో సైబర్ క్రిమినల్స్ కలకలం లేచింది. ఏకంగా తాసిల్దార్‌కి ఫోన్ చేసి నేరగాళ్లు రూ. 3 లక్షల 30 వేలు వసూలు చేశారు. అవినీతి నిరోధక శాఖ అధికారుల పేరు చెప్పగానే సదురు అధికారి డబ్బులు అకౌంట్ నుండి బదిలీ చేసినట్లు తెలుస్తుంది. లంచగొండి ప్రభుత్వ అధికారులకు ఏసీబీ అధికారులంటే వెన్నులో వణుకు పుడుతుంది జీతాలు చాలక లంచాలకు అలవాటు పడ్డ ప్రభుత్వ అధికారులను లంచాలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ సంఘటనలు ఎన్నో చూసాం కానీ దానికి భిన్నంగా యాదాద్రి జిల్లా రాజాపేట తహసీల్దార్‌గా పని చేస్తున్న దామోదర్‌కు ఇటీవల కాలంలో ఏసీబీ అధికారులమని ఫోన్ చేసి బెదిరి డబ్బులు లేకుంటే అరెస్ట్ చేస్తామని బెదిరించారు. కొద్ది రోజుల తర్వాత తీరా నకిలీ గాళ్లనీ తెలటంతో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు తహసీల్దార్ దామోదర్ ఈ సంఘటన తెలుసుకున్న రాజాపేట ప్రజలు దామోదర్ అవినీతికి అంతేలేదని నిజాయితీ గల అధికారి ఐతే ఫోన్‌లో బెదిరింపులకు బయపడి ఇలా డబ్బులు ఇవ్వడని అంటున్నారు. తహసీల్దార్ దామోదర్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఏసీబీ అధికారుల సుమోటోగా కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టాలని కోరుకుంటున్నారు తహసీల్దార్ దామోదర్ పెదల రక్తం తాగి రాజాపేట తహసీల్దార్ ఆఫీస్ను లంచాలు ఇస్తేనే పనులు జరిగేలా మార్చాడానికి అంటున్నారు తహసీల్దార్ దామోదర్ కు లంచాలు ఇచ్చిన రైతులు ఉన్నారని ఏసీబీ అధికారులు రాజాపేట తహసీల్దార్ ఆఫీస్ పై దాడులు నిర్వహిస్తే దామోదర్ అవినీతి బట్టబయలు అవుతుందని డిమాండ్ చేస్తున్నారు.

**ఎందుకు ఇచ్చారు..?**

సైబర్ క్రిమినల్స్ ఏసీబీ పేరు చెప్పగానే సదరు అధికారి రూ. 3 లక్షల30 వేలు డబ్బులు అకౌంట్లోకి పంపడం వెనక ఆంతర్యం ఏంటన్న చర్చ కూడా సాగుతుంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తాసిల్దార్ పై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు.

# ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి, అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులకు శనివారం గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవార్ల, స్వామివార్ల అనుగ్రహం గ్రామంపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా న్యాయమూర్తి జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ జన్మదిన వేడుకలను కోర్టు ప్రాంగణంలో శనివారం బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయశాఖ సిబ్బంది కోర్టు కానిస్టేబుళ్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరారు. న్యాయమూర్తి మారుతీప్రసాద్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి శాలువాలతో న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏజిపి బానోతు సురేష్‌కుమార్, న్యాయవాదులు శ్రీనివాసరావు, యాదగిరి,నాగేశ్వరరావు, శ్రీను, సైదులు, రాముడు, వీరు, అంజయ్య, వెంకటేశ్వర్లు, శంకర్‌నాయక్,నాగరాజునాయక్,కోర్టు సూపరిం డెంట్ సైదానాయక్, వినయ్, రవీంద్రారెడ్డి, మాధవి, కోర్టు కానిస్టేబుల్స్ రవి,ప్రవీణ్,రాజేష్, మధు, సైదులు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

యువతలో మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు పై

# విజ్ఞాన్ యూనివర్సిటీలో జాతీయ సదస్సు








భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామం లోని విజ్ఞాన్ హిల్స్‌లోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మెనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో శనివారము ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐసీఎస్ఎస్ఆర్) సహకారంతో "యువతలో మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు" అంశం మీద వికసిత్ భారత్‌ఏ2047 లక్ష్యంలో భాగంగా జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీఎస్ఎస్ఆర్ దక్షిణ ప్రాంత డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ హెల్త్ సైకాలజీ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ పద్మజ హాజరై మాట్లాడుతూ సోషల్ సైన్సెస్, రీసెర్చ్ అంశాలే లక్ష్యంగా ఐసీఎస్ఎస్ఆర్ పనిచేస్తోం దన్నారు. ఎన్నో పరిశోధానాత్మక ప్రాజెక్టులకు ఇది ఆర్థికంగా తోడ్పాటునిస్తోందని తెలిపారు. ప్రస్తుతం విద్యాసంస్థలు కేవలం కంటెంట్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇన్‌స్టిట్యూ ట్‌లుగానే ఉన్నాయని,ఇలా కాకుండా కంటెంట్ జనరేటర్‌లుగా విద్యాసంస్థలు మారాలని పేర్కొన్నారు.మానసిక ఆరోగ్యం, మానసిక సంక్షేమం యొక్క ఆవశ్యకత మరియు ప్రాధాన్యతను నేటి యువత గుర్తించాలని సూచించారు. అనంతరము యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ సమాజానికి దోహదపడే అంశం మీద నిర్వహిస్తోన్న ఇటువంటి జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌కు నిధులు సమకూర్చినందుకు ఐసీఎస్ఎస్ఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కాన్ఫరెన్స్‌లో వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధ్యాయులు, పరిశోధక విద్యార్థులు సుమారు 150 మంది పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ కల్పన కోనేరు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ సరిత సత్పతి, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ సురేశ్ చంద్ర, డిపార్ట్‌మెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సునీల్, ప్రొఫెసర్లు డాక్టర్ సయ్యద్, డాక్టర్ అమీనా, డాక్టర్ లాల్ ఒకామా తదితరులు పాల్గొన్నారు.

# కెవికెను సందర్శించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గడ్డిపల్లిలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సందర్శించారు.ఈ సందర్భంంగా కలెక్టర్ కెవికెలో జరుగుతున్న వివిధ శిక్షణా కార్యక్రమాలు, విస్తరణ కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు.కెవికె శాస్త్రవేత్తలు కలెక్టర్‌కు కెవికెలో ఉన్న భూసార పరీక్షల కేంద్రం, జీవన ఎరువుల ఉత్పత్తి కేంద్రం, అజోల్ల యూనిట్, నేరుగా విత్తే పద్ధతిలో వరిసాగు, షెడ్ నెట్‌లో కూరగాయల నారు పెంపకం, వర్మికంపోస్టు యూనిట్, చేప పిల్లల పెంపకం, సెరికల్చర్ యూనిట్, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించి రైతులకు ఏ విధంగా ఉపయోగప డుతుందని తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయం,పంటల మార్పిడి, నూతన వ్యవసాయ సాంకేతికతలపై కూతులకు వివరించాలని తెలియజేశారు. కలెక్టర్ కెవికె చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు వ్యవసాయరంగంలో సుస్థిరత సాధించేందుకు ఈ విధమైన కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. హార్టికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులతో మాట్లాడి కోర్సు యొక్క ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేశారు. కెవికె ద్వారా రైతులు పొందుతున్న ప్రయోజనాలను కెవికె శాస్త్రవేత్తలు వివరించారు. మరింత సహకారం రైతులకు అందించాలని శాస్త్రవేత్తలను ఆదేశించారు. కలెక్టర్ కెవికె గడ్డిపల్లిలో జరిగే కార్యక్ర మాలకు భవిష్యత్తులో మరింత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి , ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ ప్రసాద్, ఏడిఏ రవికుమార్,మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్, కెవికె శాస్త్రవేత్తలు నరేష్, కిరణ్, మాధూరి, ఆదర్శ్, సుగంధి, కెవికె సిబ్బంది నరేష్, ఉపేందర్, సైదులు, రామ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,ప్రభాకర్ పాల్గొన్నారు.

# పట్టణానికి చేరుకున్న సీతారాచంద్రస్వామివారు

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : గత ఐదురోజులుగా పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద కళ్యాణోత్సవాలు నిర్వహించుకున్న శ్రీ సీతారాచంద్రస్వామి శని వారం సాయంత్రం పట్టణానికి చేరుకున్నారు.రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, గోదాదేవి వివిధ వాహనాలపై వేంచేశారు. సీతాలక్ష్మణ సమేత రామచంద్రస్వామి పల్లకిలో వేంచేశారు. ప్రాతః కాలంలో రామ, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేసి తిరుప్పావై సేవా కాలాన్ని అనుసంధానం చేశారు.సాయంకాలం వివిధ వాహనాలపై స్వామివారిని, అమ్మవారిని అధిష్టింపజేసి మేళతాళాలతో పట్టణానికి తీసుకవచ్చారు. పల్లకిలో సీతారామచంద్ర స్వామివారిని వేంచే సి భక్తులే బోయలుగా ఆలయానికి చేర్చారు.భాజా భజంత్రీలతో శోభా యాత్ర వైభవంగా జరిగింది. భక్తుల జయజయ ధ్వానాలతో పట్టణ పరువీధులు మారుమోగాయి. కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు, అర్చకులు మురళీకృష్ణ మాచార్యులు, భాస్కరాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, మహిళలు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మోటార్ ట్రై సైకిల్ అందించండి అంటూ వికలాంగుడి మనోవేదన



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మోటార్ ట్రై సైకిల్ అందించాలంటూ వికలాంగుడు మనోవేదనకు గురవుతున్న సంఘటన మండలంలోని కుతుబ్‌షాపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే గ్రామానికి చెందిన ఆకుల రాజేష్ అనే వికలాంగుడు పుట్టుకతో ఫ్లోర్ వాకర్ తనకి కనీస అవసరాలకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని 25 సంవత్సరాలుగా ట్రై సైకిల్‌కు దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు అందించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశాడు. కాళ్లు, చేతులు లోపం ఉన్న నేను నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడునని, వచ్చే పెన్షన్‌తో ప్రభుత్వ కార్యాలయాలు,ప్రతినిధులు చుట్టూ తిరిగితిరిగి నాకు ఓపిక చచ్చిపోతుందన్నాడు.నా కుటుంబం మీద ఆధారపడి బతుకుతున్న నన్ను లంచం ఇవ్వనిదే పని జరగదు అంటూ కొందరు అధికారులు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. నూటికి నూరు శాతం వికలాంగుడునైనా నాకు కనీసం ట్రై సైకిల్ అందించకపోవడం దురదృష్ట కరమని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు అర్హుడినైన నాకు మోటార్ ట్రై సైకిల్ ఇప్పించాలని కోరారు.

# భక్తుల కొరకు చలివేంద్ర సౌకర్యం అభినందనీయం డిఎస్పీ రవి

చివ్వెంల, మేజర్‌న్యూస్ : సమాజ సేవలో భాగంగా సూర్యాపేట లింగమంతుల స్వామి జాతరకు వస్తున్న భక్తుల కొరకు చలివేంద్రాన్ని సువెన్ కంపెనీ వారు ప్రారంభించడం అభినందనీయమని డిఎస్పీ జి రవి ప్రశంసించారు. శనివారం ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై సువెన్ కంపెనీ వద్ద లింగమంతుల స్వామి జాతరకు వెళ్తున్న భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ రవి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువెన్ యాజమాన్యం వారు ప్రతి రెండేండ్లకు ఒకసారి జరిగే జాతరను పురస్కరించుకొని జాతీయ రహదారిపై చలివేంద్రం ఏర్పాటు చేసి అందరికి మంచినీళ్లు అందించడమే కాకుండా ఈ చుట్టూ పక్కల ప్రాంత గ్రామాల ప్రజలకు ఆర్వో ప్లాంట్స్ ద్వారా మంచినీటి సరఫరా చేస్తూ పేదవారికి విద్య, వైద్య సహాయ సౌకర్యాలు అందిస్తున్నారని తెలిపారు. పలు రకాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సువెన్ ఫార్మాసిటికల్స్ వారు వారి సామాజిక సేవ విస్తరణ కార్యక్రమాల్లో భాగంగా భక్తులకు మంచినీటిని అందించడం ప్రశంసించనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్సై మహేష్, సువెన్ ఫార్మా ఫ్యాక్టరీ మేనేజర్స్ వెంకటరమణ, ఆర్‌వి రమణ, పివి రమణ, ఎమ్ వెంకటరమణ, డివి శేషగిరి, టి శ్రీనివాసరావు, రాంబాబు, దుస్సా సైదులు, మహేష్, జీవన్‌నాయక్, కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదినం రోజు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఈ నెల 17న బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బిఆర్ఎస్ పట్టణ కార్యాలయం నందు హరితసేన నియోజకవర్గ ఇంచార్జి ఇంజమూరి రాజేష్ ఆధ్వర్యంలో వృక్షార్చన గోడ పత్రికను ఆవిష్కరించి న సందర్భం గా ఆయన మాట్లాడారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహించే వృక్షార్చనలో భాగంగా మున్సిపల్ పరిధిలో ప్రతివార్డులో, గ్రామాల్లో యువత పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ చేపట్టిన హరిత హారంలో కోట్లాది మొక్కలు నాటడంతో నేడు తెలంగాణలో పచ్చదనం పెరిగిందన్నారు. అడవుల విస్తీర్ణం పెరగడంతో పెరగడంతో కేసీఆర్ కృషి ఎంతో వుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాగెండ్ల శ్రీధర్,రాపోలు నవీన్‌కుమార్,అరిబండి సురేష్‌బాబు, చిత్తలూరు సైదులు,లింగయ్య,గుర్రం మార్కండేయ,చిట్యాల శ్రీనివాస్, షేక్ హుస్సేన్, ఇనుపాల పిచ్చిరెడ్డి, శ్రీనునాయక్,శంకర్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

## ధనుంజయనాయుడు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించి కూలీలందరికి 12 వేల రూపాయల జీవనభృతి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన పెన్‌పహాడ్ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు కత్తి శ్రీనివాసరెడ్డితో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. ఉపాధి పనులు ప్రారంభమవుతున్నాయని అయితే పని ప్రదేశాలలో ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని పనులకు వచ్చే వారు ఎక్కువగా వ్యవసాయ కార్మికులేనన్నారు. ఎండాకాలంలో వ్యవసాయ పనులు దొరకనందున పేద ప్రజలు ఉపాధి హామీని నమ్ముకొని జీవిస్తున్నారని ఆయన అన్నారు. అయితే పని ప్రదేశంలో మంచినీరు టెంట్లు, మెడికల్ కిట్టు, అవసరమైన పనిముట్లు లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని గర్భిణులకు, వికలాంగులకు వారు చేయగలిగే పనులు మాత్రమే చూపించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి కొలతలతో సంబంధం లేకుండా పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని రోజుకు 700 రూపాయల వేతనం ఇవ్వాలన్నారు. రోజు రెండు సార్లు ఫోటో అప్లోడ్ చేసే విధానానికి స్వస్తి పలకాలని అలాగే వారం వారం డబ్బులు చెల్లించాలని పాత బకాయిలను ఇవ్వాలని కోరారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకాలకి 2,50,000 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 86వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని, ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలో ఇది భాగమన్నారు.

# పెద్దగట్టుకు ఊరేగింపుగా తరలిన మకర తోరణం

చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఈనెల 16 నుంచి ఐదు రోజులపాటు జరగనున్న పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర మహోత్సవానికి శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గొల్లబజార్ నుంచి స్వామివారి మకరతోరణం భారీ ఊరేగింపుతో డప్పుల మోతల నడుమ పెద్దగట్టుకు తరలి వెళ్ళింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, పబ్లిక క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతర ఐదు రోజులపాటు పెద్ద ఎత్తున జరిగే పెద్దగట్టు జాతరను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ప్రజలకు భక్తులకు జాతరలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందన్నారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భక్తులు ప్రశాంత వాతావరణంలో జాతరను నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోడి శివ యాదవ్, హరీష్ యాదవ్, బత్తుల సాయి, వల్లపు రఘువీర్ యాదవ్, కోడి కృష్ణ, అన్నమయ్య రాము, నలమాద సైదులు, చెరుకు రాము, సాయి, యేషబోయిన చందు, కోడి రాజేష్, అఖిల్, కోడి పెద్ద సైదులు, కోడి సత్యనారాయణ, వల్లపు కిషోర్, ఏశబోయిన మల్లేష్, చిన్న మల్లయ్య, చిన్న లింగయ్య, వల్లపు మహేష్ ఉన్నారు.

